ఒక్క బస్సే దిక్కు..!

- రామన్నపేట – చౌటుప్పల్ మార్గంలో ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సు సౌకర్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- అదనంగా బస్సులు నడపాలని వేడుకోలు

రామన్నపేట : రామన్నపేట– చౌటుప్పల్ మార్గంలో గతంలో నాలుగైదు ఆర్టీసీ బస్సులు నడిపేవారు. ప్రస్తుతం ఒక్కటే బస్సు నడపిస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల ప్రజలతో పాటు మండలకేంద్రం నుంచి హైదరాబాద్‌కు వెళ్లేవారు చౌటుప్పల్ వరకు ఇదే బస్సులో వెళ్తారు. ప్రస్తుతం నడుస్తున్న బస్సు ఉదయం 8గంటలకు చౌటుప్పల్ నుంచి బయలుదేరి 9గంటలకు రామన్నపేటకు చేరుకుంటుంది. తిరిగి 10గంటలకు చౌటుప్పల్‌కు చేరుకొని అక్కడి నుంచి నల్లగొండకు, నల్లగొండ నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు వెళ్లి సాయంత్రం 4 గంటలకు చౌటుప్పల్‌కు వస్తుంది. సాయంత్రం 4గంటలకు చౌటుప్పల్ నుంచి బయలుదేరి 5గంటలకు రామన్న పేటకు చేరుకుంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మధ్యలో దాదాపు 8గంటల పాటు ఈ


చౌటుప్పల్‌కు వెళ్లే బస్సు ఎక్కేందుకు క్యూ కట్టిన ప్రయాణికులు

మార్గంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు అసౌర్యానికి గురవుతున్నారు. మధ్యాహ్నం సమయంలో బస్సు సౌకర్యం లేక వివిధ పనుల నిమిత్తం హైదరాబాద్, చౌటుప్పల్, పోచంపల్లి, నారాయణపురం, ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వాహనాలు సైతం ఈ మార్గంలో అరకొరగా ఉండడంతో చిట్యాల మీదుగా నలభై కిలోమీటర్ల చుట్టూ తిరిగి చౌటుప్పల్‌కు వెళ్లాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి చౌటుప్పల్ – రామన్నపేటకు మార్గంలో అదనపు బస్సులు నడిపించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

అదనపు బస్సులు నడపాలి



రామన్నపేట, సిరిపురం, వెల్లంకి గ్రామాలకు చెందిన ప్రజలు చౌటుప్పల్, హైదరాబాద్‌కు పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. రామన్నపేట– చౌటుప్పల్ మార్గంలో ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సు సౌకర్యం ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి ఈ మార్గంలో అదనంగా బస్సులు నడిపించాలని కోరుతున్నాం.

– పున్న వెంకటేశం, సిరిపురం

దేశ సమగ్రతను కాపాడేందుకు యువత ఉద్యమించాలి

భువనగిరిటౌన్ : దేశ సమగ్రతను కాపాడేందుకు యువత ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. పట్టణంలో సోమవారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి ఈ మహాసభలు నాంది కావాలని యువతకు సూచించారు. పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సమగ్ర యువజన విధానం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఏఐవైఎఫ్ అన్నారు. ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని అన్నారు. ఈ నెల 15నుంచి 18 వరకు తిరుపతిలో జరిగే జాతీయ మహాసభలకు యువకులు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల శ్రీనివాస్, ఎండీ నయీమ్, సహాయ కార్యదర్శి బొలగాని అశోక్, కోశాధికారి సుద్దాల సాయి కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఘనంగా కార్ల్ మార్క్స్ జయంతి

చౌటుప్పల్ : కమ్యూనిస్టులంతా కార్ల్ మార్క్స్ అడుగుజాడల్లో నడవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో కార్ల్ మార్క్స్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ, బూరుగు కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు గోశిక కరుణాకర్, నాయకులు రాగీరు కిష్టయ్య, బాలయ్య, దాసు, శ్రీను, రాజు, యాదయ్య, ఖయ్యూం పాష, స్వామి, ఆనంద్, శివ, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, జయమ్మ, పెంటయ్య పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్లపై అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సర్వీస్‌రోడ్ల వెంట చేపట్టిన అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో చేప ట్టిన సర్వీస్‌రోడ్లను వెంటనే పూర్తి చేయాలని, సర్వీస్‌రోడ్లపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్కారం నుంచి చౌటుప్పల్ పట్టణంలోకి వచ్చే మార్గంలో అడ్డంగా ఉన్న నిర్మాణాలను తక్షణమే తొలగించి సర్వీస్ రోడ్డును నిర్మించాలన్నారు. నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. పట్టణ ప్రయోజనాన్ని విస్మరించి కేవలం ఓట్ల కోసం రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ సమస్యలపై మరింతగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, మునగాల తిరుపతిరెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, సత్యం, వెంకటేష్, ధనుంజయ్య, అయిలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కాయితి ముత్యాలు, ఐలయ్య, తడక సురేఖ, నూనె మాధవి తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో పాల్గొన్న గంగిడి మనోహర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

ఏ- గ్రేడ్ కిందనే ధాన్యం కొనుగోలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మూసీ పరివాహక ప్రాంతంలో పండించిన వరి ధాన్యాన్ని ఎ– గ్రేడ్ కింద పరిగణించి కొనుగోలు చేయలని ఆలిండియా కిసాన్‌మోర్చా సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సీతావాణిగూడెం, ముక్తాపూర్‌తో పాటు మండలంలోని గౌస్‌కొండ, శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులతో మాట్లాడి ధాన్యం అమ్ముకోవడానికి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతుధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు రూ.5 వందలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. శివారెడ్డిగూడెం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని బీగ్రేడ్‌కింద కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సుర్కంటి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండ్ల రాజుయాదవ్, గొలనుకొండ ప్రభాకర్, భగవంత రెడ్డి, రవీందర్‌రెడ్డి, మశ్చేందర్, చిలుకల మల్లేశ్, ఉప్పునూతుల నర్సింహ, శ్రీకాంత్ పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న గోలి మధుసూదన్ రెడ్డి, నాయకులు

సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం కాంట్రాక్టు జౌట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు ఉద్యమించాలన్నారు. అనంతరం జౌట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్, , మిషన్ భగీరథ యూనియన్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ల ఆధ్వర్యంలో పలువురు అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, సీహెచ్ శ్రీను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ , ఎస్‌డీ ఉమర్, గంటిపాక శివ, రేఖ, కర్నాకర్, వెంకటేష్, మహేష్, వసంత, లక్ష్మి, మమత, వాల్య పాల్గొన్నారు.

మేడే వేడుకలు

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి , ఏనుగు సాయి రెడ్డి, భీమనబోయిన జంగయ్య, గూడూరు బుచ్చిరెడ్డి, పన్నాల పాండు రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, చేగురి నరసింహ, కేసాని మల్లేశం, ఎల్లంకి బాలయ్య, సింగిరెడ్డి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, హమాలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంల ఆర్ జనార్దన్, బేజాడి కుమార్, మల్లయ్య, సుదర్శన్, ఆంజనేయులు, బాబు, రాములు, బిక్షపతి, మహేందర్, నరేందర్ పాల్గొన్నారు.

బాహుపేట, యాసోజిగూడెంలో ..

మండలంలోని బాహుపేట, యాసోజిగూడెం గ్రామంలో ఐఎఫ్‌టీయూ, పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మురళి, శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మలిగె దశరథ, నాయకులు లందగిరి వెంకటయ్య, ఎర్రం శ్రీనివాస్, గునెమోని రాములు, టంగుటూరి బ్రహ్మయ్య, మందారి మార్క్, కానుగు బాలరాజు, ఉబ్బు యాదయ్య,యాదయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో 33/11కేవీ లైన్ మరమ్మతులు, విద్యుత్‌తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మల తొలగిస్తున్న నేపథ్యంలోభూదాన్‌పోచంపల్లి, రేవనపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ కె.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లి పరిధిలో పోచంపల్లి పట్టణం, మార్కండేయనగర్, భద్రావతికాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేటినుంచి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

భూదాన్‌పోచంపల్లి : మండలంలో మంగళవారం నుంచి జూన్ 12వ తేదీ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారిణి శైలజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం పోచంపల్లి, ఈ నెల 7న పిలాయిపల్లిలో, 8న రామలింగంపల్లి, 9న భీమనపల్లి, 13న శివారెడ్డిగూడెం,14న అలీనగర్, 15న గౌస్‌కొండ, 16న జలాల్‌పురం, 20న దంతూర్, 21న మెహర్‌నగర్, 22న దోతిగూడెం, 27న వంకమామిడి, 28న హైదర్‌పూర్, కప్రాయిపల్లి, 29న ముక్తాపూర్, జూన్3న ధర్మారెడ్డిపల్లి, 4న జిబ్లక్‌పల్లి, పెద్దరావులపల్లి, 5న జగత్‌పల్లి, 10న కనుముకుల, 11 ఇంద్రియాల, 12న దేశ్‌ముఖి గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పంటల సాగుపై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

బొమ్మలరామారం : మండలంలో మంగళవారం నుంచి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఇన్‌చార్జ్ మండల వ్యవసాయాధికారి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హాజీపూర్, మైలారం, రామలింగంపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏరువాక కేంద్రం జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న వీరవెల్లి, 14న చందుపట్ల, 21న అనాజీపురం, జూన్28న మోటకొండూరు మండల కేంద్రంలో, జూన్ 4న బొమ్మాయిపల్లి, 11న తుక్కాపురం గ్రామాల్లో పంటల సాగు విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నటట్లు తెలిపారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మోత్కూరు : అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన పలువురు సోమవారం ఎంపీడీఓ డి.బాలాజికి వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు అనర్హులను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేశారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి ఒక జాబితా రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కిరణ్, చందు, సోమరాజ్, కె.నగేష్, కె.మల్లయ్య, జె.గౌతమ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వడ్డెబోయిన వెంకటేష్



భువనగిరిటౌన్ : తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జిల్లాకు చెందిన వడ్డెబోయిన వెంకటేష్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

భువనగిరిటౌన్ : మోటకొండూరు మండలం కేంద్రంతో పాటు, వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన అడెపు శ్రీనివాస్, ఈరగాని శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మోటకొండూరు మండలం ఏర్పడి ఆరేళ్లవుతున్న బస్సు సౌకర్యం కల్పించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని వినతిపత్రం పేర్కొన్నారు.

కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి

వలిగొండ : కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని రెడ్లరేపాక ఆదివారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దేశబోయిన నరసింహకు చెందిన మేకలదొడ్డిపై వద్ద ఆదివారం రాత్రి వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో నాలుగు మేకలు మృతి చెందాయి. మరికొన్ని మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. నష్టపోయిన గొర్రెల కాపరిని ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు దేశబోయిన సూర్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శినికి నివాళి


చౌటుప్పల్ : బార్ అసోసియేషన్ కార్యాలయంలో మౌనం పాటిస్తున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శినికి మృతికి సంతాపం తెలుపుతూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు మౌనం పాటించి నివాళులర్పించారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ప్రతినిధులు రాపోలు వేణు, అల్లి స్వాతి, జెల్ల రమేష్, జక్కర్తి శేఖర్, ఎండి.ఖయ్యూం, పిట్టల భిక్షమయ్య, తాడూరి పరమేష్, మక్తాల నర్సింహ్మ, చామట్ల జంగయ్య, బడుగు శ్రీకాంత్, పిట్టల భరత్ చంద్ర, పాల పరమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని మృతి న్యాయరంగానికి తీరని లోటు

భువనగిరిటౌన్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని అకాల మృతి న్యాయ రంగానికి తీరని లోటని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఆమె చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవాధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య, అధ్యక్షులు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండీ నేహాల్, శ్రీహరి, సీసా శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ పాల్గొన్నారు.

'మిస్ వరల్డ్' పోటీలను రద్దుచేయాలి

భువనగిరిటౌన్ : హైదరాబాదులో నిర్వహించనున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత, ఎస్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, ఎస్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శోభన సబిత డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే అరికట్టలేని పాలకులు అందాల పోటీలను నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. పోటీలకు నిర్వహించేందుకు చేసే ఖర్చును మహిళా సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. సమావేశంలో ఆయా సంఘాల మహిళా నాయకులు పాల్గొన్నారు.

అందాల పోటీలు నిర్వహించొద్దు

భూదాన్‌పోచంపల్లి : ప్రపంచ అందాల పోటీలను నిర్వహించొద్దని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగుడాల శివ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ నెల 7నుంచి హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన అందాల పోటీలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అందాల పోటీల నిర్వహణ ద్వారా ప్రభుత్వం తమ ఖజానాను నింపుకోవాలని చూస్తుందని విమర్శించారు. సంస్కృతి, సాంప్రదాయాలకు పెట్టపీట వేస్తున్న మన తెలంగాణలో మహిళలను ఆట వస్తువులుగా చూపించే అందాలను పోటీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న రాచకొండ సీత

పాటల సీడీ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట : మోటకొండూర్ మండలానికి చెందిన బైరపాక స్వామి రచించి, రూపొందించిన పాటల సీడీని సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బైరపాక స్వామి పాటల సీడీని రూపొందించారు. తనపై అభిమానంతో పాటలు రాసి, పాడిన బైరపాక స్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కసావు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ముక్కెర్ల సతీష్, గునగంటి బాబురావు గౌడ్, ఆరె శ్రీధర్‌గౌడ్, కె.సతీష్‌రాజ్, నర్సింహ, గడ్డం చంద్రం, బొట్టు రాజు, రేపాక స్వామి, బీర్ల మహేష్, మాటూరి బాలయ్యగౌడ్ తదితరులున్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

భువనగిరి:రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి అన్నారు. సోమవారం మండలంలోని అనంతారం గ్రామంలోని అయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ను తనిఖీ చేశారు. అ పల్లెదవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ మురళీ మోహన్, విజయ, రేణుక, వసుద, సురేష్‌కుమార్,రమాదేవి, ఆశకార్యకర్తలు శోభ, లింగలక్ష్మీ,కల్పన, విజయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వలసదారులను తరలించాలి


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చి పట్టణ కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో అక్రమ వలసదారులను గుర్తించి తరలించాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ మాయ దశరథ, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సరాల శ్రీనివాస, పాదరాజు ఉమా శంకర్ రావు, నీలం రమేష్, పుల్కం రాములు, కొల్లోజు శ్రవణ్, ఏనుగు సతీష్ రెడ్డి, మహమూద్, పరమేష్, మట్ట వేణు గోపాల్, యాట వెంకటేష్, రత్నపురం శ్రీశైలం,ఎదగాని సంతోష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

వలిగొండ : ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కిష్టాఫర్ అన్నారు. ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొండాపురం శ్రీనివాస్, అంతటి రవి.మంటి లింగయ్య, సంగిచెట్టి జనార్ధన్, గడ్డమీది పరశురాం, గంధ మల్ల శ్రీనివాస్, చేర్యాల సుగుణమ్మ గంధ మల్ల గోపాల్, పబ్బు స్వామి. కానుకుంట్ల పుష్ప, స్వామి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగదివ్య

మోటకొండూర్ : మండలంలోని ఇక్కుర్తి, దిలావర్‌పూర్, మాటూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తహసీల్దార్ నాగదివ్య పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన కొనుగోళ్లు జరపాలని సూచించారు. ఆమెవెంట కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం


మాట్లాడుతున్న ఎంఈఓ భాస్కర్

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సోమవారం ఎంఈఓ సుంకోజు భాస్కర్ ప్రారంభించారు. శిబిరంలో వాలీబాల్, ఖోఖోపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దశరథ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, పోలేపాక భిక్షపతి, బాలరాజ్, గంధమల్ల స్వామి రాజు, ఐలయ్య, జలాని పాల్గొన్నారు.

పంటల మార్పిడితో లాభాలు అధికం


మాట్లాడుతున్న ఇందుధర్ రెడ్డి

తుర్కపల్లి : పంటల మార్పిడితో అనేక లాభాలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఇందుధర్ రెడ్డి, డాక్టర్ ప్రసున్న అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు పంట దిగుబడులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, ఏడీఏ శాంతి నిర్మల, ఏఓ శ్రీ ఉమా, ఏఎంసి డైరెక్టర్ పట్టునాయక్,రాంచంద్రయ్య, ఏఈఓ పృథ్వీరాజ్, దివ్య, జెస్సిక, తిరుమలరావు, కావ్య,రాకేష్ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలో ఫెయిలైన వారి కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్,బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి బీమ్ సింగ్ అన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సోమవారం పరిశీలించారు. అడ్వాన్స్ సంప్లమెంటరీ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పిడుగుపాటుకు పాడి గేదె మృతి

మోటకొండూర్ : పిడుగుపాటుకు పాడిగేదె మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పీసరి తిరుమలరెడ్డి తన కున్న పాడి గేదెను పొలం వద్ద గల కొట్టంలో కట్టి వేసి వచ్చాడు. ఆదివారం రాత్రిపిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

వలిగొండ : మండలంలోని అరూర్ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, నాయకులు బందారు నరసింహారెడ్డి, ఆవుల స్వామి, బండి రవికుమార్, పోలెపాక చిమ్మయ్య, పోలేపాక చంద్రయ్య, కళ్లెం బాల శంకర్, చిలకమర్రి కనకాచారి, పిట్టల సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలి


పూజలు చేస్తున్న చామల ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌చందర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలని చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్‌చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శిఖ అరవింద్ గౌడ్, కూరెళ్ల శేఖర్ గౌడ్, నవీన్ గౌడ్, రమేష్ గౌడ్, సురేష్ రెడ్డి, ఎండీ ఇలియాస్, నరేష్ గౌడ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో గంగాదేవి పండుగను సోమవారం యాదవ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది సత్తయ్య, మద్ది వెంకన్న, మురళి, దాసరి వీరన్న,కడారి సైదులు, శివయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పదవిని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడితే ఊరుకోం

యాదగిరిగుట్ట : పదవి పేరుతో అక్రమాలకు పాల్పడితే ఊరుకోమని కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కర్రె వెంకటయ్య, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పేరపు రాములు కురుమ, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కురుమ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ఉన్న యేగ్గే మల్లేశం అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొమురవెల్లిలో కురుమ సత్రాలకు సంబంధించిన డబ్బుల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం కురుమ, కొన్నె మల్లేష్ కురుమ, బీరయ్య, బీర్ల మహేష్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

రామన్నపేట : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన కాలేరు శ్రేష్ఠ (సీఈసీ), కాలేరు నందిని(ఎంఎల్‌టీ), కాలేరు వర్షిత(ఈటీ)లను సోమవారం మండల విద్యాధికారి గవ్వా జ్యోతి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, మెసెంజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిలువ నీడ కరువు

అడ్డగూడూరు: మండలంలోని చౌల్లరామరం ,చిర్రగూడూరు, బోడ్డుగూడెం గ్రామాల స్టేజీల వద్ద బస్సు షెల్టర్లు లేకపోవడంతో లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నిలువ నీడలేకపోవడం బస్సుల కోసం రోడ్లపై గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. స్టేజీల వద్ద వృద్ధులు, చిన్న పిల్లలు రోడ్లపైనే కూర్చుంటున్నారు. మండుతున్న ఎండల్లో సమయానికి బస్సులు రాక తాగడానికి నీరు లేక నానా యాతన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల స్టేజీల వద్ద బస్సు షెల్టర్ నిర్మించి తాగునీటి వసతి కల్పించాలని పలువురు ప్రయా ణికులు కోరుతున్నారు.


చౌల్లరామారం స్టేజ్ వద్ద ఎండలో నిలబడిన ప్రయాణికులు